**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 28 సెప్టెంబర్, 2022.

## దేశ రక్షణ భేరి జయప్రదం చేసిన ప్రజలకు, కార్యకర్తలకు అభినందనలు

సిపిఐ(యం) కేంద్ర కమిటీ పిలుపుపై సెప్టెంబర్ 14 నుండి 27 వరకు దేశ రక్షణ భేరిని రాష్ట్రంలో జయప్రదం చేసిన ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ అభినందనలు తెలియజేస్తున్నది. తీవ్రమైన ఎండను, కొన్నిచోట్ల వర్షాలను సైతం లెక్కజేయకుండా వేలాదిగా ప్రజలు ఈ సభలకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా విజయవాడ, కూనవరం, విశాఖపట్నం, పుట్టపర్తిలలో భారీ బహిరంగ సభలు జరిగాయి. జాతీయ నాయకులు హాజరై ప్రసంగించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో సభలు, ప్రదర్శనలు జరిగాయి.

మోడీ ప్రభుత్వం గత ఎనిమిదేళ్ళలో దేశ ప్రజలకు, రాష్ట్రానికీ చేసిన మేలు ఒక్కటీ లేకపోగా పైగా భారాలు, నిరుద్యోగం పెంచింది. రాష్ట్రానికి ద్రోహం చేసింది. పోలవరంలో గిరిజనులను ముంచారు. రాష్ట్ర ప్రజలు మోడీ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. విసుగెత్తిపోయారు. అదే సమయంలో రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి కేంద్రానికి లొంగిపోయిన రాష్ట్ర ప్రభుత్వంపైనా అసంతృప్తి పెరుగుతోంది. రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ ఇద్దరూ కలిసి మోడీ పల్లకిని మోయడంపట్ల ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్రం హక్కులకోసం మన రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు నిలబడాలని కోరుతున్నాము.

మోడీ పాలనకు చరమగీతం పాడేందుకు, రాష్ట్ర ప్రజలపై జగన్ ప్రభుత్వం వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో సమైక్య ఉద్యమాలకు సిద్ధం కావాల్సిందిగా ప్రజానీకానికి సిపిఐ(యం) పిలుపునిచ్చింది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి